

ఫర్టిలైజర్‌సిటీ : మాట్లాడుతున్న బీఆర్ఎస్ లీగల్ సెల్ బాధ్యులు




యైటింక్లయిన్ కాలనీ :మాట్లాడుతున్న గౌస్



పాలకుర్తి : కేశోరాం ట్యాంకర్స్ అసోసియేషన్ నాయకులతో మాట్లాడుతున్న కౌశికహరి

# ‘ఖని’లో బీఆర్ఎస్ భారీ ర్యాలీ

- చివరి రోజు హోరెత్తిన ప్రచారం
- వాడవాడలా బీఆర్ఎస్ నాయకుల ప్రదర్శనలు



పాలకుర్తి : బైక్ ర్యాలీ తీస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గోదావరిఖని, నవంబర్ 28: అసెంబ్లీ ఎన్నికల ప్రచారం మంగళవారం ముగిసింది. రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌కు మద్దతుగా చివరి రోజు పార్టీ నాయకులు, కార్యకర్తలు వాడవాడలా ప్రచారాన్ని హోరెత్తించారు. జై కేసీఆర్, జైజై బీఆర్ఎస్ నినాదాలతో వీధులన్నీ హోరెత్తాయి. ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గోదావరిఖనిలో భారీ మైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక తిలక్‌నగర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ అన్ని ప్రాంతాల మీదుగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాకు చేరుకుంది. ఆయా ప్రాంతాలల్లో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడారు. రామగుండంలో ఎగిరేది గులాబీ జెండానేనని అన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

**చందర్‌ను గెలిపించుకుందాం**

ఈనెల 30న కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఓయూ, శాతవాహన జేఏసీ ఫౌండర్ చైర్మన్స్ మందాల భాస్కర్, చెన్నమల్ల చైతన్య పిలుపునిచ్చారు. స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో వారు మాట్లాడారు. తెలంగాణ సమాజం గుర్తించి హర్షం వ్యక్తం చేయాలన్నారు. ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్, బీజేపీ అధికార దాహం కోసం ఆధిపత్యం కోసం నిరుద్యోగులను ఎరలాగా వాడుకుంటూ అధికార పార్టీపై బురద జల్లే ప్రయత్నం మానుకోవాలన్నారు. దాదాపుగా 1.60లక్షల ఉద్యోగాలను భర్తీ చేసుకున్నామని, మరో 40వేల ఉద్యోగాలను కూడా నోటిఫికేషన్లను ఇచ్చామనీ, మూడోసారి ప్రభుత్వం రాగానే డిసెంబర్‌లో 4న జాబ్ క్యాలెండర్ విడుదల చేసి విద్య, వైద్య రంగాలలో అందరికీ కొలువులిచ్చే దిశగా పాలన ఉండబోతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అరుణ్‌కుమార్, మాదాసు రామ్మూర్తి, విజయ్, కిరణ్, పవన్, రాజశేఖర్, రవికుమార్, కొండ విజయ్, రమేశ్, మహేందర్, మల్లయ్య తదితరులున్నారు.

**బైక్‌ర్యాలీలు**

పాలకుర్తి, నవంబర్28: పాలకుర్తి మండలంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున గ్రామాల్లో బైక్‌ర్యాలీలు, ప్రదర్శన నిర్వహించారు.మహిళలు,యవకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కారుగుర్తుకు ఓటువేయాలని నినాదాలు చేశారు. గ్రామగ్రామాన బీఆర్ఎస్ నాయకులు ర్యాలీలు నిర్వహించారు. బసంత్‌నగర్, కుక్కలగూడూర్, వేంనూర్, ఈసాలతక్కళ్లపల్లి, జయ్యారం, గుడిపల్లి,కొత్తపల్లి, రామారావుపల్లి, పుట్నూర్‌లో యువకులు, మహిళలు ఇంటింటికీ వెళ్లి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు.

**ఫ్లైయాష్ ట్యాంకర్స్ నాయకులతో సమావేశం**

కేశోరాం సిమెంటు కర్మాగారం ఫ్లైయాష్ ట్యాంకర్స్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ సమావేశం బసంత్ నగర్‌లో జరిగింది. రామగుండం ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి కోరు కంటిచందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు కౌశికహరి కోరారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, పరిశీలకుడు నారదాసు లక్ష్మణ్‌రావు, బసంత్‌నగర్ సర్పంచ్ కట్టెకోల వేణుగోపాల్‌రావు, తోడేటి రవికుమార్, నాగరాజు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ ప్రచారం జోరు**

యైటింక్లయిన్‌కాలనీ, నవంబర్ 28 : పట్టణంలోని 15,16,17,18,19 డివిజన్ల కార్పొరేటర్లు మందల కిషన్ రెడ్డి, సాగంటి శంకర్, బాదే అంజలీదేవీ, తాళ్ల అమృతరాజయ్యతోపాటు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మేడి సదానందం ఆధ్వర్యంలో గులాబీ శ్రేణులు చివరి రోజువిస్తృత ప్రచారం నిర్వహించారు. రామగుండంలో నాలుగేండ్లుగా చందర్ కోట్ల రూపాయలు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. ఈ నెల 30న జరుగనున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి చందర్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఎరవెల్లి గోపాల్‌రావు, గూడెల్లి రాంచందర్, కొండ్ర స్టాలిన్ గౌడ్, దాసరి శ్రీనివాస్, దాసరి బాలరాజు, పులి రాకేశ్, కుమార్‌నాయక్, సారయ్యనాయక్, పరకాల ప్రశాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

**కేసీఆర్‌తోనే మైనార్టీల సంక్షేమం**

మైనార్టీల సంక్షేమం ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమని మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండీ గౌస్‌పాషా పేర్కొన్నారు. ప్రెస్ భవన్‌లో ఆయన మాట్లాడారు. పట్టణంలోని మైనార్టీలు బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సీఎం కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా రూ. 23వేల కోట్లతో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మించి విద్యనందిస్తున్నారని తెలిపారు. షాదీముబారక్, మసీదు మౌలానా, ఇమామ్‌లకు ప్రతినెల రూ. 5వేలు ఇస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 10వేలు ఇస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పట్టణంలో షాదీఖానతోపాటు ఉర్దూ లైబ్రరీ ఏర్పాటుకు హామీ ఇచ్చారని తెలిపారు. మైనార్టీ సంక్షేమం కోసం కృషి చేస్తున్న కేసీఆర్‌కు మైనార్టీలందరూ అండగా ఉండి ఈ నెల 30న కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సమావేశంలో కూబా మజీద్ సదర్ సలీమోద్దీన్ మహమ్మద్, సయ్యద్ సైబాద్, పాషా, షఫీ, అమ్జద్ పాల్గొన్నారు.

**అభివృద్ధికి పట్టం కట్టండి**

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 28: రామగుండం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని బీఆర్ఎస్ లీగల్ సెల్ ప్రధానకార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్ కోరారు. గోదారిఖనిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా ఉందన్నారు. ఎమ్మెల్యే కోరు కంటి చందర్ చేసిన అభివృద్ధిని చూసి మరోసారి గెలిపించాలని కోరారు. సమావేశంలో లీగల్ సెల్ ఉపాధ్యక్షులు నడిపెల్లి కిషన్ రావు, దేశెట్టి అంజయ్య, సలహాదారులు దాదా సలాం, ముచ్చకుర్తి కుమార్, గోశిక ప్రకాశ్, సానం మురళి, పులిపాక ప్రవీణ్, గాజుల రాజ్ కుమార్, సిరిమల్ల అనిల్, వేల్పుల అరుణ్‌కుమార్ ఉన్నారు.

**ఇంటింటికి వెళ్లి.. చివరగా అభ్యర్థించి**

కోల్‌సిటీ, నవంబర్ 28: రామగుండం నగర పాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను గోదావరిఖని 47వ డివిజన్ అడ్డగుంటపల్లిలో ప్రచారం చేశారు. ఈనెల 30న కారు గుర్తుకు ఓటు వేసి కోరుకంటి చందర్‌ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. రామగుండం నియోజక వర్గం అభివృద్ధి చెందాలంటే ప్రజలంతా ఆలోచించి ఆగం గాకుండా ఓటు వేయాలని కోరారు. ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

**మోకాళ్లపై కూర్చొని... రెండు చేతులు జోడించి...**

28వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపురి పులేందర్ వినోభా నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులతో కలిసి మోకాళ్లపై కూర్చొని ప్రతి ఒక్కరికీ దండం పెడుతూ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కొండ సురేశ్, ప్రేమ్‌కుమార్, ఎండీ మున్వర్, రవి, ములుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధికి అవకాశం ఇవ్వండి**

అంతర్గాం, నవంబర్ 28: కారుగుర్తుకు ఓటేసి రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి అవకాశం కల్పించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతి నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఐదేళ్లలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేపట్టిన అభివృద్ధిని వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌గా ఉన్న సమయంలో ఒక్క మినీ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ కూడా తీసుకురాలేని విమర్శించారు. ప్రజా సేవకు అంకితమైన బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌ను ఈ ఎన్నికల్లో మరోసారి ఆశీర్వాదించి మరింత అభివృద్ధికి చోటు కల్పించాలని ఓటర్లను కోరారు.

**హోరెత్తిన నినాదాలు**

జ్యోతినగర్, నవంబర్ 28: రామగుండం, ఎన్టీపీసీ పట్టణాల్లో బీఆర్ఎస్ శ్రేణుల నినాదాలతో వీధులన్నీ హోరెత్తాయి. రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌ను గెలిపించాలని ర్యాలీలు, ఇంటింటా ప్రచారం చేశారు. రామగుండం 21వడివిజన్‌లో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ సరిత ఆధ్వర్యంలో, ఎన్టీపీసీ నాలుగో డివిజన్‌లో డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, రెండో డివిజన్‌లో కార్పొరేటర్ రమణారెడ్డి, మూడో డివిజన్‌లో కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం జరిగింది. ఇక్కడ మాజీ కార్పొరేటర్ అహ్మద్‌బాబు, నాయకులు ఇసంపల్లి తిరుపతి, శిరంశెట్టి, సాజిత్, అతారుద్దీన్, వేణుగోపాల్, కనకపాల్, సంతోశ్, షేరుబాయ్, తౌఫిక్, రమేశ్, సాయి, రమేశ్, సాదిక్ పాషా, జస్వంత్, వినీత్, సాయికృష్ణ, జశ్వంత్, ప్రణయ్ ఉన్నారు. ఈదునూరి పర్వతాలు, ఈదునూరి అశోక్, రాంపెల్లి శ్రీనివాస్, వంశీ, రాంబాబు, ముడపు లక్ష్మి, విజయ ఉన్నారు.



యైటింక్లయిన్ కాలనీ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



కోల్‌సిటీ : ప్రచారం చేస్తున్న కో ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను



జ్యోతినగర్ : రామగుండంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కోల్‌సిటీ : మోకాళ్లపై కూర్చొని చేతులు జోడించి ఓట్లు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ ఇంజపురి పులెందర్